ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి లక్ష్యం

- సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

మద్దిపాడు: ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. శనివారం మండలంలోని మల్లవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మేలు జరుగుతుందంటే ముఖ్యమంత్రి ఎంత ఖర్చయినా పెట్టడానికి వెనకాడే ప్రసక్తే లేదన్నారు. ముఖ్యమంత్రిగా ప్రజల బాగోగులు చూసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ఆయన నడిపిస్తున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం అన్ని విధాలుగా పాటుపడుతున్న జగనన్నని మళ్లీ సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. ముందుగా వైద్యశాఖ సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే టీజేఆర్ సందర్శించారు. పలువురు రోగులతో మాట్లాడారు. వారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గురించి గొప్పగా చెబుతుంటే సంతోషంగా ముందుకు సాగారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మండవ అప్పారావు ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, నాయకులు గట్టినేని అయ్యన్న, గుడ్డపాతల రవి, విల్సన్, బత్తుల శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ నారా సుబ్బారెడ్డి, నాగులుప్పలపాడు మండల కన్వీనర్ శ్రీమన్నారాయణ, అన్వేష్, శ్రీకాంత్, సన్నపురెడ్డి రమణమ్మ, జయమ్మ, నల్లూరి రాజా, పీడియాట్రిక్ డాక్టర్ చందు, గైనకాలజిస్ట్ తేజశ్విని, ఆర్థోపెడిక్ డాక్టర్ సీహెచ్ జీవన్, ఆస్పత్రి డాక్టర్లు ఆనందమోహన్, జగదీష్, శ్రావణ్, వినీల, వైద్యారోగ్యశాఖ సిబ్బంది, రోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చేజర్లలో జగనన్న ఆరోగ్య సురక్ష

ఒంగోలు రూరల్: రూరల్‌లోని చేజర్ల సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ చాగంటి రవికుమార్ రెడ్డి తొలుత రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా ఒంగోలు ఎంపీపీ పల్లపోలు మల్లిఖార్జునరెడ్డి కార్డియాలజీ విభాగాన్ని ప్రారంభించారు. ఎంపీడీవో పి.అజిత జనరల్ విభాగాన్ని, చిన్న పిల్లల విభాగాన్ని ప్రారంభించారు. సర్పంచ్ చాగంటి రవికుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడారు. దేశంలో ఎన్నడు లేనట్లుగా ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఎంపీడీవో పి.అజిత, ఎంపీపీ పల్లపోలు మల్లిఖార్జునరెడ్డి ప్రసంగించారు. కరవది మెడికల్ ఆఫీసర్ సుందర్‌ప్రసాద్ మాట్లాడుతూ ఇది చారిత్రక కార్యక్రమన్నారు. కృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



మల్లవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, నాయకులు

ఉప్పుగుండూరులో...

నాగులుప్పలపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శనివారం ఉప్పుగుండూరులో ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ప్రారంభించి మాట్లాడారు. రోగుల యోగక్షేమాలు అడిగి తెలుసుకుని మందులు అందజేశారు. అనంతరం ఇటీవల నూతనంగా నియమితులైన వలంటీర్లకు నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, పార్టీ మండల అధ్యక్షుడు పోలవరపు శ్రీమన్నారాయణ, హౌసింగ్, శాలివాహన కార్పొరేషన్ల స్టేట్ డైరెక్టర్లు కొలకలూరి విజయ్‌కుమార్, పేరాల చెన్నకేశవులు, సర్పంచ్ దేవరకొండ జయమ్మ, ఎంపీటీసీ మున్నంగి వెంకట్రావు, మాదాసు రాంబాబు, కొంజేటి సురేష్, ఎంపీడీవో జయమణి, తహసీల్దార్ సుజన్‌కుమార్, మెడికల్ ఆఫీసర్ ఓనారియెల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీపీ, జెడ్పీటీసీ పరిశీలన...

ఉప్పుగుండూరులో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కార్యక్రమాన్ని ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ యాదాల రత్నభారతి అశోక్ పరిశీలించారు. లిడ్ క్యాప్ స్టేట్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్, ఎంపీటీసీ తాటి అనురాధ, పొద పవన్, సర్పంచ్ ఘట్టమనేని అశోక్, షేక్ సల్మా, మద్దిసాని నాగేశ్వరరావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రపాడులో...

చీమకుర్తి: చంద్రపాడు గ్రామంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, పార్టీ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ ఏలియా, ఎంపీటీసీ వాకా అంజిరెడ్డి, వైఎస్సార్ సీపీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అల్లూరు (కొత్తపట్నం): జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌లో పరీక్షలు చేయించుకుని ఆరోగ్యంగా ఉండాలని ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి కోరారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం అల్లూరు గ్రామంలో ఎంపీపీ చేతులతో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఏపీ ఎన్‌జీవో అధ్యక్షుడు కూచిపూడి శరత్, ఎంఈవో తులసీ కుమారి, సీడీపీవో ఫణిరాజుకుమారి, పంచాయతీ కార్యదర్శి ఐపీ రామారావు,

ఎంపీడీవో పి.సుజాత, ఈఓఆర్డీ ఏ.బాలచెన్నయ్య, డిప్యూటీ తహసీల్దార్ అర్జున్‌రెడ్డి, గ్రామ పెద్దలు వీరేపల్లి రామచంద్రారెడ్డి,అల్లూరు ఎంపీటీసీ సభ్యుడు మిటనసల శాంతారావు, ఉప సర్పంచ్ తాటిపర్తి సుబ్బారెడ్డి, డాక్టర్ హేమంత్ కుమార్ గ్రూప్‌గా వెళ్లి పరిశీలించారు.

గణేశుని శోభాయాత్రను ప్రారంభించిన కావ్యారెడ్డి



గణపయ్య శోభాయాత్రను ప్రారంభిస్తున్న కావ్యారెడ్డితో స్థానిక మహిళలు

మద్దిపాడు: జంట గ్రామాలైన మద్దిపాడు మండలంలోని నేలటూరివారిపాలెం, సంతనూతలపాడు మండలంలోని గురవారెడ్డిపాలెం సెంటర్లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 14 అడుగుల గణేశుని విగ్రహ శోభాయాత్రను శనివారం వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి సతీమణి కావ్యారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేలటూరు, నేలటూరివారిపాలెం, గురవారెడ్డిపాలెం గ్రామాల ప్రజలతో తన మామ బాలినేని శ్రీనివాసరెడ్డికి, తన భర్త ప్రణీత్‌రెడ్డికి మంచి పరిచయాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో జంట గ్రామాలకు తాను రావడం ఆనందంగా ఉందని అన్నారు. యువకులంతా కలిసికట్టుగా ఉండి ఇటువంటి ఉత్సవాలు నిర్వహించం వలన గ్రామంలో ఐక్యత ఉంటుందన్నారు. రెండు గ్రామాల ప్రత్యేకత కూడా అదేనన్నారు. అనంతరం చిన్నపిల్లలతో చీటీలు తీయించి లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని మేళతాళాలతో వారి ఇళ్లకు వెళ్లి అందించారు. స్వామివారి శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందించారు. విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి దగ్గరలో ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు.

ఎంఈఓ సేవలు అభినందనీయం

చీమకుర్తి: చీమకుర్తి ఎంఈఓగా, ప్రభుత్వ హైస్కూలు హెచ్‌ఎంగా సేవలందించి నాగులుప్పలపాడు ఎంఈఓగా బదిలీ అయిన టీ రవి పనితీరు అభినందనీయమని ప్రభుత్వ హైస్కూలు ఉపాధ్యాయులు కొనియాడారు. ఇటీవల జరిగిన బదిలీల్లో చీమకుర్తి మండల ఇన్‌చార్జి ఎంఈఓగా పనిచేస్తున్న రవి రెగ్యులర్ ఎంఈఓగా నాగులుప్పలపాడుకు బదిలీ అయ్యారు. ఆయనతో పాటు చీమకుర్తి ప్రభుత్వ హైస్కూల్లో పనిచేస్తూ పలువురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లగా, చీమకుర్తిలోని హైస్కూలు ఇన్‌చార్జి హెచ్‌ఎం వి. సుబ్రహ్మణ్యం, టీచర్లు శనివారం శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. స్థానిక టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎంఈఓ రవిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పలు అభివృద్ధి పనులకు ఆమోదం

చీమకుర్తి: చీమకుర్తి మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ బాపతు వెంకటరెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన మున్సిపల్ సమావేశంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. సమావేశంలో 40 అంశాల అజెండాను ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కమిషనర్ షేక్ ఫజులుల్లా, కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కమిషనర్

పర్మినెంట్ నంబర్ కేటాయించాలి

ఒంగోలు సెంట్రల్: ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగులకు ఇచ్చిన త్రిచక్ర వాహనాలకు పర్మినెంట్ నంబర్ కేటాయించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ కాలేషా కోరారు. ఏపీ విభిన్న ప్రతిభా వంతుల వయో వృద్ధుల సహాయ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌కు ఆయన శనివారం వినతి పత్రం అందించారు. 1750 త్రిచక్ర మోటార్ వాహనాలను పభుత్వం అందించిందన్నారు. వాహనాలను ప్రభుత్వం అందించినదని, అయితే పర్మినెంట్ నంబర్ లేక పోవటంతో ఆవేదన వ్యక్తం చేశారు.

క్లుప్తంగా

మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

మద్దిపాడు: ఎస్సీలకు భూమి ఇప్పిస్తానంటూ వారి వద్ద డబ్బు తీసుకుని మోసం చేసిన వ్యక్తిపై స్థానిక ఎస్సై బీ శ్రీకాంత్ శనివారం కేసు నమోదు చేశారు. మండలంలోని పెదకొత్తపల్లి అంజయ్యనగర్‌కు చెందిన దాసరి అంజయ్య అదే కాలనీకి చెందిన ఎద్దు అంజయ్యకు ప్రభుత్వం ద్వారా పొలం ఇప్పిస్తానని చెప్పి రెండుసార్లు యాభై వేల రూపాయలు తీసుకున్నాడు. ఈ విషయం ఐదు సంవత్సరాలుగా నడుస్తుండగా ఎద్దు అంజయ్య కుమారుడు దాసరి అంజయ్యను పొలం ఇప్పించలేదు కాబట్టి తమ డబ్బు తిరిగి ఇవ్వాలని కోరగా ఇవ్వలేదు. పైగా బూతులుతిడుతూ అసభ్యంగా మాట్లాడాడని పోలీసులకు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై వివరించారు.

జీవనోపాధి మెరుగు కోసం దోహదం



సర్టిఫికెట్లు అందుకుంటున్న మహిళలు

ఒంగోలు సెంట్రల్: వృత్తి విద్యా శిక్షణతో నైపుణ్యం సాధించి జీవనోపాధి మెరుగు పరుచుకోవచ్చని జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ కె. శ్యాం సునీల్ అన్నారు. స్థానిక కేశవ రాజు కుంటలో నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక మంత్రిత్వ శాఖ సహకారంతో నిర్వహించి బ్యూటీ కేర్ శిక్షణ శనివారం ముగిసింది. 20 మందికి ధ్రువీకరణ పత్రాలు అందించారు.

విద్యుత్ అంతరాయం

ఒంగోలు రూరల్: రూరల్‌లోని త్రోవగుంట సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న ఆటోనగర్, త్రోవగుంట, మండువవారిపాలెం, త్రోవగుంట హైవే, వలేటివారిపాలెం గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ నిలుపుదల చేస్తారు. నూతన విద్యుత్ యంత్రాలు త్రోవగుంట సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో అంతరాయం కలుగుతుందని ఒంగోలు రూరల్ ఏఈ ఆర్. ఆర్ చెన్నారెడ్డి తెలిపారు.

పీసీబీ రూపకల్పనపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులు

ఒంగోలు సెంట్రల్: పేస్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఆధ్వర్యంలో శనివారం పీసీబీ రూపకల్పనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్‌టీ అండ్ సీఎస్ సంస్థ ప్రతినిధులు డాక్టర్ ఎస్‌వీ నరేష్, ప్రభుకుమార్, రత్నకుమారి, లక్ష్మి, ఖాజా వారం రోజులుగా విద్యార్థులకు జరుగుతున్న వర్క్ షాప్‌లో సలహాలిస్తున్నారు. విద్యార్థులకు పీసీబీ తయారీపై అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, ఈసీఈ విభాగపు అధిపతి అప్పారావు పాల్గొన్నారు.

కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు



లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న నాయకులు

ఒంగోలు సెంట్రల్: కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని బీజేపీ కార్యదర్శి తీగల సత్యవతి అన్నారు. స్థానిక సుందరయ్య భవన్ రోడ్‌లో శనివారం మండల ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించారు. నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఒంగోలు ఐదో నగర పార్టీ ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీ నారాయణ, మహిళా బాధ్యురాలిగా సుజాతను నియమించారు. పార్టీ డాక్టర్స్ సెల్ కన్వీనర్ కొమ్మి నరసింగరావు, పార్టీ ఐదో నగర అధ్యక్షుడు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

పరస్పరం కేసులు నమోదు

ఒంగోలు టౌన్: ఘర్షణ విషయమై ఇరు పక్షాలు శనివారం ఫిర్యాదులు చేసుకోవడంతో కేసులు నమోదు చేసిన ఘటన శనివారం జరిగింది. నగరంలోని కాపు కల్యాణ మండపం వద్ద నివశించే షేక్ నాయబ్ రసూల్, తమ్ముడు షేక్ రసూల్ కారు డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. ఇదే ప్రాంతంలోని ముత్యాలమ్మ కుమార్తె శ్యామలకు కారు డ్రైవర్‌గా వెళ్లేవాడు. శ్యామలకు డ్రైవింగ్ నేర్పించేవాడు. అయితే రసూల్ డ్యూటీ మానుకున్నాడు. దీంతో ముత్యాలమ్మ, శ్యామల, ఆమె కుమారుడు వర్ధన్‌లు కలిసి దూషించడమే కాకుండా శనివారం ఉదయం బజారుకు వెళుతున్న అన్నాదమ్ములతో ఘర్షణకు దిగారు. ఇది చూసిన రసూల్ తల్లి, సోదరి అక్కడికి పరుగు మీద వచ్చి వారిని కాపాడారు. ముత్యాలమ్మ కుటుంబంతో తమకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని వన్‌టౌన్ పోలీసుకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా నాయబ్ రసూల్ కుటుంబంతో తమకు ప్రాణహాని ఉందని ముత్యాలమ్మ కూడా పోలీసులకు ఫిర్యాదు చేసింది. రెండు కేసులు నమోదు చేసిన పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజల సహకారంతో పరిశుభ్ర సమాజం



స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి తదితరులు

ఒంగోలు: ప్రజల సహకారంతో పరిశుభ్రతతో కూడిన సమాజాన్ని ఆవిష్కరించవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి అన్నారు. శనివారం స్థానిక జిల్లా న్యాయస్థానంలో ఆవరణలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అనేది ప్రతి ఒక్కరి దినచర్యలో భాగంగా మారాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా పరిశుభ్రతతో కూడిన సమాజాన్ని ఆవిష్కరించడం సాధ్యపడుతుందన్నారు. దీనివల్ల అంటు వ్యాధులు ప్రబలకుండా నివారించవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆలోచనల మేరకు రాష్ట్ర హైకోర్టు ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని న్యాయస్థానాల్లో స్వచ్ఛ భారత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అదనపు జిల్లా న్యాయమూర్తులు డి. అమ్మన్నరాజా, టి.రాజా వెంకటాద్రి, ఎంఏ సోమశేఖర్, సీనియర్ సివిల్ న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.సత్య శ్రీనివాసులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాలు మాయం

ఒంగోలు టౌన్: స్కూటీలు చోరీకి గురైనట్టు వన్‌టౌన్ పోలీసు స్టేషన్లో కేసులు నమోదయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం...నగరంలోని సీతారాంపురానికి చెందిన కె. రజనీ ఇంటి వద్దే టైలరింగ్ చేస్తుంటుంది. ఆగస్టు 8న తన ఇంటికి సమీపంలోని దోశ పిండి కొనేందుకు స్కూటీపై వెళ్లి దోశ పిండి కొనుగోలు చేసి చూడగా స్కూటీ కనిపించలేదు. శనివారం వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

టూ వీలర్..

కందుకూరులో పోస్ట్‌మాస్టర్‌గా ఉద్యోగం చేసే రాజా ప్రసన్న కుమార్ వ్యక్తిగత పనుల నిమిత్తం ఆగస్టు 14న భార్యతో కలిసి ఒంగోలుకు వచ్చారు. భాగ్యనగర్ రెండో లైనులోని ఒక మెడికల్ షాపు వద్ద మోటారు బైకు ఆపి దాని ఎదురుగా ఉన్న హోటల్‌లో టీ తాగేందుకు వెళ్లి రాగా బైక్ కనిపించలేదు. శనివారం వన్‌టౌన్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

ఫొటోగ్రాఫర్లకు సత్కారం



ప్రతిభ పురస్కారం పొందిన శ్రీనివాసరావు, ప్రసాద్‌లను సన్మానిస్తున్న సభ్యులు

ఒంగోలు సెంట్రల్: వృత్తిలో నిబద్ధతతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు వస్తుందని వక్తలన్నారు. ఒంగోలు ఎంసీఏ భవన్‌లో శనివారం రాష్ట్ర ప్రతిభ పురస్కార అవార్డు గ్రహీతలకు మీడియా కెమెరా మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మీడియా కెమెరా మెన్ అసోసియేషన్ సభ్యులు కొమ్మూరి శ్రీనివాస్ (హిందు శ్రీను), సాక్షి ఫొటో గ్రాఫర్ ఎం. ప్రసాద్‌లను శనివారం సన్మానించారు. అధ్యక్షుడు వి. నాగేశ్వరరావు, షేక్ ఇష్తేకర్ బాష, కోరుకొండ సుబ్బారావు, అర్చకల రాజశేఖర్, ప్రతాప్ రెడ్డి, నాగరాజు, గెరా అజయ్, బాబు, బాబీ, రామరాజు, వెన్న పాల్గొన్నారు

విభిన్న ప్రతిభావంతులకు పథకాలు అందాలి

ఒంగోలు అర్బన్: ప్రభుత్వం దివ్యాంగులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిర్దేశించిన సమయంలో అందించాలని ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కుమార్‌రాజా జిల్లా అధికారికి సూచించారు. శనివారం ఒంగోలుల టీసీపీసీని తనిఖీ చేశారు..

3న స్పాట్ అడ్మిషన్

ఒంగోలు: స్థానిక దామచర్ల ఆంజనేయులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో మొదటి సంవత్సరం సీట్ల భర్తీ కోసం ఈనెల 3న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కాలేజీ ప్రిన్సిపాల్ పీవీఎల్ఎన్ శివప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని బ్రాంచీల ల్యాబ్‌లలో పూర్తి సదుపాయాలు, ఉత్తమ బోధన సిబ్బంది, ప్రాంగణ నియామకాలు కలిగిన కళాశాలగా వివరించారు. ఆసక్తిగలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అక్టోబరు 3వ తేదీ ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కాలేజీకి హాజరు కావాలన్నారు. స్పాట్ అడ్మిషన్లలో ప్రవేశం పొందిన అభ్యర్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదని తెలిపారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 9912342039 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

బస్టాండ్‌లో మౌలిక వసతులు కల్పించాలి

- ప్లాస్టిక్ వినియోగాన్ని పక్కాగా నిషేధించాలి
- కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో పరిశుభ్రత పాటించడంతో పాటు అదనపు మరుగుదొడ్లు నిర్మించి ప్రయాణికులకు మౌలిక వసతులు కల్పించాలని ఆర్‌ఎంను కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవనంలో శనివారం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్ కమిటీ, జిల్లా వినియోగదారుల హక్కుల పరిరక్షణ సమితి సంయుక్త సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొనగా, ఇరుసంఘాలు తెలిపిన సమస్యలను కలెక్టర్ ఆలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలలో కల్తీని అరికట్టాలన్నారు. రేషన్ బియ్యం దారి మళ్లకుండా పక్కాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం పనిచేయాలని ఆదేశించారు. పెట్రోలు బంకుల్లో వినియోగదారులకు కనీస సౌకర్యాలు ఉండేలా బంకుల నిర్వాహకులకు అవగాహన కల్పించాలన్నారు. గ్యాస్ వినియోగదారుల వద్ద ఎక్కువ ధర వసూలు చేస్తే చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం ఎక్కువగా ఏర్పడుతున్న ప్రాంతాలను పరిశీలించి సరైన చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్లు, నాన్‌వెజ్ మార్కెట్ల వద్ద పారిశుధ్యం మెరుగ్గా ఉండాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటోందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు పక్కాగా ప్లాస్టిక్ నివారణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశం అనంతరం వినియోగదారుల సంఘం రూపొందించిన అవగాహన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో వివిధ ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, సాంఘిక సంక్షేమ శాఖాధికారి, ఏపీఎస్‌సీఎస్‌సీఎల్ జిల్లా మేనేజర్, ఆహార భద్రత అధికారి, తూనికలు కొలతల శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, డ్రగ్ కంట్రోలర్, మార్కెటింగ్, వాణిజ్య శాఖ అధికారులు, వినియోగదారుల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, పక్కన జేసీ శ్రీనివాసులు, మేయర్ గంగాడ సుజాత

ఎస్ఈజెడ్‌లో స్వచ్ఛత పక్షోత్సవాలు

మద్దిపాడు: మండలంలోని గుండ్లాపల్లి ఏపీఐఐసీ గ్రోత్‌సెంటర్‌లోని స్పెషల్ ఎకనమిక్ జోన్ (సెజ్)లో స్వచ్ఛత పక్షోత్సవాల సందర్భంగా శనివారం ఆథరైజ్డ్ ఆఫీసర్ మహమ్మద్ అస్లం ఉస్మాని ఆధ్వర్యంలో సెజ్ కంపెనీల ఉద్యోగులు, కార్మికులు ర్యాలీ నిర్వహించారు. సెజ్ మెయిన్ గేట్ వద్ద నుంచి గ్రోత్‌సెంటర్ ముఖ ద్వారం వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వరకూ ర్యాలీ చేశారు. పచ్చదనం, పరిశుభ్రత పాటించాలంటూ నినాదాలు చేశారు.

సుమారు 200 మందికిపైగా కార్మికులు ర్యాలీలో పాల్గొని బ్యానర్లు ప్రదర్శించారు. కేంద్ర ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమలశాఖ, విశాఖ పట్టణం ప్రత్యేక ఆర్థిక మండలి డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్ రోష్ని అపరంజి ఆదేశాల మేరకు ఎస్ఈజెడ్‌లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆథరైజ్డ్ ఆఫీసర్ తెలిపారు. నేడు ఉదయం 10 నుంచి 11 గంటల వరకూ సెజ్‌లో కార్మికులు, ఉద్యోగులంతా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో పాల్గొవాలని ఆయన కోరారు.